## సంక్రాంతి కథల పోటీలో రు. 1000/- ద్వితీయ బహుమతి పొందిన కథ

# గోధూళి వేళ.

సర్వేశ్వర శాస్త్రులవారి పాత పెంకుటింటి చూరు కప్పుమీద ఒకటీ అరా కాకులువచ్చి చేరుతున్నాయి అవి సభదీరేవేళకి—శాస్త్రులవారి శిష్యగణమంతా అక్కడ పోగవుతుంది.

కోనేటిగట్టున మర్రిచెట్టుకి వేళ్ళాడే ఋషి పక్షులు టపటప''మని కొట్టుకునే చప్పుళ్ళు అక్కడకి సన్నగా వినబడుతున్నాయి.

శాస్త్రిగారి పెరటింటివేపు కొబ్బరి చెట్ల వెనక సూర్యుడు ఎర్రబారిపోయి కునికి పాటుకి సిద్ధమవుతున్నాడు బాదం చెట్టుమీద చిలుకలు. చెట్టుకింద బాదం పిక్కలేరు కుంటూ పిల్లల-సందడి జాసీగానే వుంది.

మేతకెళ్ళిన పశువులు పాకల్లో చేరాయి. వాటని చూసి పెయ్యలు సంతోషంతో గెంతులేసూ అరుస్తూ నాటి సంతోషాన్ని ప్రకటిస్తున్నాయి.

అలాంటి చల్లని సాయంత్రం వేళ—

శాస్త్రుల్లు గారింటో. కూలిపోతున్న ప్రహరీగోడ పక్కన నిట్టాటకి కట్టబడిన తెలావు-కన్నె ఊడ పెరుకు కునేందుకు వ్యర్థప్రయత్నం చేస్తోంది

అప్పుడది "గోవు మాలచ్చిమి"లా లేదు—

భారతీయత మీదుగటిన పుణ్యాల ప్రోవులా లేదు—

అచ్చంగా బలి పశువులా వుంది.

స్వేచ్ఛకోసం ఆరాటపడుతున్న పుట్టు బానిసలా వుంది

'అంబా' అని అరచి తన గోడు వినే నాధుడెవరూ అక్కడలేరని అర్థమైపోయిన దానిలాగా వుంది. తలాడిస్తూ. కళ్ళు తప తపలాడిస్తోంది. తోకతో అదేపనిగా పొట్ట మీగ కొట్టుకుంటోంది.

దాని కళ్ళచుట్టూ కారిన కన్నీరు చారలు కట్టి. అసహ్యంగా వుంది.

కన్నీళ్ళు మనుషుల సొత్తు కాని. పశువులది కాదుకదా!

మరందుచేత దాని కన్నీటికి కారణం కంట్లో నలక పడింగనో. కళ్ళరోగం వచ్చిందనో చెప్పుకోవాలి మరి.

దాని పిలుపునందుకుని జవాబు పలక బానికున్న ఆ తెలావు ఒక్క దూడ-ప్రస్తుతం అక్కడ లేదు. అగ్రహారం వీధి చివర్లో వెంకన్న పంతులుగారిట్లో వుందది.

వెంకన్న పంతులు అప్పుడు భార్యతో పులగుమ్మిడి ఒడియాల గురించిమాట్లాడుతున్నాడు.

* * *

సర్వేశ్వర శాస్త్రులు పేడతో అలికిన గడపమీద బాసింపట్టు వేసుకుని కూర్చున్నారు. అతని పక్కన తాంబూలం పెట్టె. వెండి పొడుంకాయ ఉన్నాయి. గావంచా కట్టుకుని. మెళ్ళో తావళాలు. రుద్రాక్ష పండికట్లతో—అతను వేదాన్ని కూచోపెట్టి కట్టున్నారు. ఆయన నంచుంటే వేదాన్ని నించుంది పెట్టిన ంటారు.

శాస్త్రిగారిక వారి తండ్రి బసవన్న ఋగితగారి నుంచి సంక్రమించిన ఆస్తి-ఆ పాత పెంకుటిల్లు. శివాలయంలో అర్చకత్వం. రాగి చెంబు. ఉద్ధరిణ. ఓ సాలి గ్రామం. పాత పంచాంగాల కట్ట. భూములెప్పుడో అన్యాక్రాంతమైపోవడమో. అప్పుల తీర్మానాలకింద అమ్మడైపోవడమో జరిగింద.

తాత తండ్రుల కాలంలో వివాహం. చవులం. జాతకర్మ. నామకరణం. అన్నప్రాశన-అవీ యివీ అనకుండా అన్ని శుభ కర్మలకి వాళ్ళదే ఆధిపత్యం. ఆ గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల్లో పౌరోహిత్యం కూడా వారిదే.

తమ తాతగారు క్రమాంత స్వాధ్యాయి అని. వేదం అన్ని సన్నాలూ. జట. ఘన. పనస.అనర్గళంగా వొప్పచెప్పగల ఘనాపాఠీ అని అతను గర్వంగా చెప్పుకుంటూ వుంటారు.

ఆయన సంధ్యా వందనం. బ్రహ్మయజ్ఞం. పితృతర్పణం చేసి. ఎటోస్నానం చేసి వస్తూంటే యావత్తు జనం దండాలు పెట్టి తప్పుకోవడం తప్పిస్తే ఎదురుపడి ఆయన కళ్ళబడేవారు కాదుట.


ఆ మహానుభావుడు నిప్పును నీళ్ళతో కడిగేవాడు.

ఆయన మాట్లాడితే వేదవాక్కు.

ఆయన ముహూర్తం కడితే దేవతలు హర్షించేవారు. ఆయన వివాహం చేయిస్తే ఆ దంపతులు ఏడాతిరకుండా పుచ్చపువ్వు లాంటి పిల్లల్నికని. పిల్లాజెల్లాతో సుఖంగా బతికేవారుట.

పరమ నిష్ఠాగరిష్ఠుడు. కొంచెం కోపిష్ఠి. అయితేనేం ఆ కోపం ఆయనకి అలంకారమే తప్పిసే మరేం కాదు.

నమకం, చమకం, దశ శాంతులు,




నా జననం 12—10—'49 వ తేదీన పార్వతీపురంలో. అక్కడే H. S L. C. వరకూ హైస్కూలు చదువు తర్వాత విజయనగరం ప్రభుత్వ మహారాజా సంస్కృత కళాశాలలో భాషా ప్రవీణ చదివాను. ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంనుంచి ఎమ్ ఏ. (తెలుగు) ప్రథమ శ్రేణిలో కృతార్థత చెందాను ప్రస్తుతం సాలూరు గవర్నమెంటు జూనియర్ కాలేజీలో తెలుగు పండితునిగా పని చేస్తున్నాను.

నాకు వివాహమైంది ఇద్దరు పాపలు-శైలజ, కిరణ్మయి. '66 నుంచి రచనా వ్యాసంగం. ఇంతవరకు అన్ని తెలుగు పత్రికలలోను వందపైగా కథలు, కొన్ని కవితలు ప్రచురించబడ్డాయి. గత సంవత్సరం ఆంధ్రభూమి వారు నిర్వహించిన కథల పోటీలోనూ, ఈ యేటాది ఆంధ్రపత్రికలోనూ నా కథలకు బహుమతులు వచ్చాయి.

నా కథకు ద్వితీయ బహుమతి యిచ్చి ప్రోత్సహించిన ఆంధ్రజ్యోతి వారపత్రిక సంపాదకులకు నా కృతజ్ఞతలు.

—పంతుల జోగారావు

# గోపాలబ్బాయికి కోటిదండాలు



పంచ సూక్తులూ న్యాసంచేసి పార్థివానికి నివేదన చేసి కానీ ఔపోసన పట్టేవాడు కాదుట ఆయన—

ఇవంతా శాస్త్రిలవారు తమ శిష్యుల ఎదుట వర్ణించి చెప్తూవుంటే వాళ్ళు చెవు లప్పగించి వింటూ వుంటారు. అలాంటి

# పంతులు జోగారావు




వంశంలో పుట్టిన శాస్త్రిగారి సరసన కూచోడమే వారికి గర్వకారణంగా వుంటుంది. వారి శుశ్రూష చెయ్యడం అదృష్టంగా భావిస్తారు వాళ్ళు.

ఆ గ్రామంలో పురోహితులందరూ నిన్నా మొన్నటివరకూ ఒక సంఘంగా వుండేవారే. కానీ ఇటీవలే వాళ్ళకి పొరపొచ్చాలు బయలుదేరి మూడు చీలికలుగానూ, రెండు ప్రధాన వర్గాలుగానూ విడిపోయేరు.

అందులో ఓ వర్గానికి సర్వేశ్వర శాస్త్రులు పెద్ద దిక్కు. ఆయన ప్రాపున చేరి ఆయన నిర్దేశించిన కార్యాలకి హాజరవుతూ, దొరికిన సరుకులూ, దక్షిణలూ తెచ్చియిస్తూ అందులో తమ వాటా తీసుకుపోయి జీవనం గడుపుకునే వాళ్ళంతా ఆయన శిష్యులు ఎవరెవరు ఏ యే యిళ్ళల్లో జరిగే శుభాశుభ కార్యాలకి హాజరవాలీ అన్నది నిర్ణయించే హక్కు శాస్త్రిగారిదే. ఆయన అనుచరులకి తెలుసు. వారిమాట జవదాటితే—గ్రామంలో పౌరోహిత్యం మాట దేవుడెరుగు, పట్టెడన్నం కూడా దొరకదని!

అరుగుమీద కూచుని, అరగంట నుంచీ

శిష్యులో తెల్లావు తగువు గురించే మాట్లాడుతున్నారు శాస్త్రులు గారు.

బుచ్చబ్బాయి, సూరిపంతులు ఆయనకి కొంచెం దూరంలో నులక మంచంమీద కూచుని, ఆయన మాటలు వింటూ తల లూపుతున్నారు. చినవెంకు అరుగు పక్కవారగా కూచుని శాస్త్రులగారి వేపు చూస్తూ మధ్యలో ఎదురింటి గోడమీగ అంటించిన సినిమా వాల్‌పోస్టర్ వేపు దొంగచూపులు చూస్తున్నాడు. పౌరోహిత్యంలో ప్రవేశించడం తప్పనిసరైన పనయినట్లు, తన కందులో అదే ఆసక్తి లేనట్టూ ఉంటాడతను. పంచె కట్టడం నామోషీగా తోచి, తీరిక వేళలో ఫేంటూ, చొక్కాతోనే తిరగడానికి ముచ్చటపడుతూ వుంటాడు.

శాస్త్రులవారికి ఎదురుగా కొంచెం దూరంలో జంధ్యాలు ఒడుకుతూ నిల్చునే మాట్లాడుతున్నాడు గౌరీపతి. పంచెని మోకాళ్ళమీదికి లాక్కుని కుడి తొడమీద తాళం బిళ్ళని సర్రున రాసి వదుల్తూ దారానికి ముప్పిడి వేస్తున్నాడు. తాళబ్బిళ్ళ గాల్లో లోలకంలా వేలాడుతూ అటూ, యిటూ వేగంగా తిరుగుతోంది. కొత్తగా యీ మధ్యే గావంచా కట్టి, పంచాంగం చేతపట్టిన చయనులు, ఆ తాళబ్బిళ్ళ ఎటు తిరిగితే అటు కళ్ళు తిప్పుతూ మార్చి మార్చి చూస్తున్నాడు. గౌరీపతి ముప్పిడి వెయ్యటంలో చూపిస్తున్న లాఘవం అతనికి ఆశ్చర్యాన్నీ, కుతూహలాన్నీ కలిగిస్తోంది. ఓసారి దాన్నందుకుని ప్రాక్టీసు చెయ్యాలని వున్నప్పటికీ లోగడ ఓసారి తనడిగితే గౌరీపతి కసిరికొట్టడం గుర్తొచ్చి ఊరుకున్నాడు.

"జంధ్యానికి ముళ్ళెన్ని వుంటాయో, ఎందుకసలలా అన్నే వుండాలో తెలుసురా కుంకా.... అది తెల్సుకున్నాక అడుగు యిస్తాను—" అని తనని విదిలించి సేడు గౌరీపతి.

అందువల గౌరీపతికి జడిసి వూరుకున్నాడు చయన్లు. "ఎన్నయేయిరా జంధ్యాలు?" అడిగేరు శాస్త్రులుగారు.

"నా శ్రాద్ధం—ఏదీ యింకా ఓ మాసం కూడా కాందే...." మాసమంటే ముప్ఫయ్యని వాళ్ళ పరిభాష.

"ఎంకన్న పంతులు అద్దురూపాయ కోటి యిచ్చేస్తున్నాట్ట" సూరి పంతులు అన్నాడు జనాంతికంగా.

"ఇస్తాడిస్తాడు- అవి జంజాలు కావు.... వాటితో పశువుల్ని కట్టొచ్చు" ఈసడించేసి, అంతటితో తృప్తిపడక బుర్ర నచీదీసి గావంచాకి చెయ్యి తుడిచేసుకున్నాడు గౌరీపతి.

అతడన్న మాటకి శాస్త్రులు గారితో పాటు అందరూ ఫెళ్ళున నవ్వుకదుపుతూ నవ్వేరు. ఆ తర్వాత వారి సంభాషణ మళ్ళీ తెలావుమీదికి వెళ్ళింది. కొరకడానికి గడ్డిపరకలు లేక, ఆద ఉదయం నుంచీ చుటుకు పోతోంది. పెయ్యి ఎక్కడా కనిపించక బాధతో ఊరికే అరుస్తోంది.

సర్వేశ్వరశాస్త్రిగారి భార్య పెరట్లో పచ్చడి రుబ్బుతోంది. ఆవిడ దాని అరుపులు మరి వినలేకపోయింది. చెయ్యి ఖాళీ చేసుకుని, వీధిగదిగుమ్మం దగ్గరకొచ్చింది.

"మిమ్మల్నే, మాట" అంది భర్తనుద్దేశించి.

శాస్త్రులుగారు మోచేతిమీద వంగి గది వేపు తొంగి చూస్తూ, 'ఏమిట' న్నట్టుగా తలెగరేశారు.

"ఇంట్లో మాలక్ష్మి ఆకలో నకనకలాడి పోతోంది. మీలో మీరు తగువులుపడ్డవేనా, దాని సంగతి కాస్త చూసేదేమైనా వుందా?" అడిగింది.

శాస్త్రులుగారికి చిర్రెత్తుకొచ్చింది. 'తెయ్యి' మని వొంటికాలిమీద లేచేరు. "నీ కెందుకే ఏబ్రాసి మొహమా! మా గొడవల్లో తలూర్చకు - అడ్డమైనవాడూ దానమిస్తే పటి తెచ్చింనది. ఇంతలో చావదు గె" అనరిచేరు.

శాస్త్రులగారి భార్య తెల్లబోయేరు.

ఇదేం చోద్యం? ఎవరు దానమిస్తే మాత్రం-అది నోరూ వాయీలేని పశువు కాదూ! దానికింత గడ్డీ కుడితీ పెటకుండా మాడ్చి చంపితే పంచ మహాపాతకాలూ చుట్టుకోవూ!

"అది కాదండీ- నాయుడింటికి కబురు పెట్టి కొంచెం ఎండుగడ్డి తెప్పించండి.... పాపం, అది...." భయపడుతూనే నసిగే రావిడ.

"నువ్వు నోర్మూయ్యవే దిష్టిపిడత ముహందానా! అదేం చావదని చెప్పేనా? ఛస్తే పీడాపాయె....ఇన్ని నీళ్ళొదిలేద్దాం.... చల్లన్నమో, మధ్యాహ్నం మిగిలిన పులుసో దానికి తగలెయ్యి-నువ్వు ముందు లోపలకి తగలడు.ఫో" అరిచేరు శాస్త్రులు. ఆవిడ ముఖం చిన్నబుచ్చుకుని లోవలికి వెళ్ళిపోయేరు.

శాస్త్రులుగారు ధాం ధూంలాడిపోడం మొదలుపెట్టారు. ఆయనకి భార్య యిలా నలుగురి మధ్య నోరెత్తి చూపిస్తూ అడగడం మహా అపరాధంగా తోచింది. ఒళ్ళంతా కారం నల్చినట్లయింది. 'దీని సిగ్గోసిరి.... ఇదిటా, నాకు ధర్మసూత్రాలు చెప్పశంట పోయేకాలం కాకపోతే యీ కాలపు ఆడముండల పెడసరం బుద్ధులు దీనికి వచ్చినట్టున్నాయ్' అనుకొన్నారు కసిగా.

ఆ తర్వాత అతని కోసం అక్కడేని వెంకన్న పంతులు మీదకీ, రవణమీదకీ మళ్ళింది. అసలీ తెల్లావు తగువంతా రవణ వల్లొచ్చింది.

"ఎళ్ళొత్తి కెటి కాల్చ- ఆ వెధవదిద్దరికీ పుట్టువు బూజులు పట- కక్కుర్తి వెధవలు, నాతో తగూకి దిగడమా... వాళ్ళంతు తేల్చేసాను వాళ్ళింక వూళ్ళో పౌరోహిత్యం వూసెత్తకుండా చెయ్యనూ! మంచినీళ్ళు పుటనివ్వనంతే వెధవలకెంత మెడపొగరా" కోపంతో రెచ్చిపోతున్నారు శాస్త్రులుగారు.

గౌరీపతి అతని కోపాన్ని రెటింపచేస్తూ అన్నాడు : "కాదండి మరీ మీరేమన్నా అన్యాయం మాటలూ, అపసంధి మాటలూ ఆడేరు గనకనా న్యాయంగా ధర కట్టి సంపకాలు చెయ్యబోతే వాడికింత పొగరేమిటీ! పల్లకీ మోసెయ్యాలి. అలాంటి పిదపకాలం బుద్ధులున్న వాళ్ళందర్నీ...."

"విఘ్నేశ్వర పూజ చేయించడం చాతకాని ప్రతీ చేటపెయ్యికీ పౌరోహిత్యం అంటే యిలాగే ఏడుస్తుంది" శాస్త్రులు గారి పక్కనున్న తాంబూలం పెట్టె అందుకుంటూ అన్నాడు బుచ్చబ్బాయి.

"మాష చక్రాల కోసం, నూలుపచ్చడి కోసం కాకపోతే ఆ అవధాన్లకీ, సొట్ట జగ్గడికీ తద్దినం మంత్రమయినావచ్చా?" సాగదీసేడు సూరి పంతులు. పంతులుకి కాస్తంత నత్తి, కంట్లో పువ్వు వున్నాయి.

"క్రిమినలు తప్పిస్తే సివిలు చూసే అర్హత వాళ్ళలో ఎందరికుంది చెప్పండి చూద్దాం" అడిగేడు మళ్ళీ గౌరీపతి.

"నిజం—నిజం- తిలదానాలుపటడానికీ, శవాల మోతకీ తప్ప, వొక్కడికొక్క ముక్క నోరు తిరగదు" అతని మాటలు ధ్రువపరిచేరు అందరూ.

వాళ్ళ దృష్టిలో సివిలంటే శుభకర్మలు. క్రిమినలంటే అపర కర్మలు. అపర కర్మలు చేసేవాళ్ళంటే చులకన భావం కూడా వుంది. మొదట్లో దేనికదే వుండేది. కాని, పరిస్థితులు మారి శుభాశుభకార్యాలు రెండింటికీ కూడా హాజరై చేయిస్తే కాని పొట్ట గడవని పరిస్థితులు వాళ్ళలో అందరికీ యేర్పడ్డాయి. అయినప్పటికీ వాళ్ళలో వాళ్ళు ఆ భేదాన్ని ఎత్తిచూపిస్తూ ఒకరొకరు ఈసడించుకోడం మాత్రం మానరు.

సర్వేశ్వరశాస్త్రులు పొడుం దట్టించి, చిటికెవేసి "నేనంటే ఎవరనుకున్నారో - మీరలా చూస్తూండండి ... భ్రష్టు వెధవలు.... ఘటా శ్రాద్ధం పెట్టేనూ

ఒక్కొక్కడికీ" అన్నారు పళ్ళునూరుతూ.

వాళ్ళ మధ్య చిచ్చు రగుల్కొవడం మొదలై చాలా కాలమయినా, అది భగ్గుమన్నది మాత్రం నాలుగయిదు రోజుల కిందటే. మనసుల్లో వాళ్ళకి చాలా రోజులుగా కావేషాలున్నాయి. ఆ ఊళ్ళోనీ, చుట్టుపట్ల కొన్ని గ్రామాల్లోనూ పౌరోహిత్యంచేస్తూ- వచ్చిన బియ్యం, పప్పులు కూరలు. దక్షిణలు,- ఆదాయం అంతా వాళ్ళు వాటాలుగా పంచుకునే వాళ్ళు. సర్వేశ్వర శాస్త్రిలదీ, వెంకన్న పంతులుకీ రెండు పెద్దవాటాలు. మిగిలింది. మిగతా వారికి వారి వారి అర్హతలబట్టి దొరికేది. కాని ఇటీవలపంపకాలవిషయంలో అవకతవకలు జరుగుతున్నాయని, తెచ్చిన పొత్తరు సరిగా చేరక దారోనే స్వాహాఅయిపోతున్నాయనీ వాళ్ళల్లో వాళ్ళకి స్పర్ధలు బయలేరాయి. అంతే కాకుండా కార్యాలకి వెళ్ళమని పస్లు పురమాయించేటప్పుడు పక్షపాత వైఖరి ప్రదర్శించడం ఆశ్రితపక్షం వారికి పెద్ద వాళ్ళిళ్ళల్లో జరిగే కార్యాలకీ, పెళ్ళిళ్ళకీ పంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని వాళ్ళ ఆరోపణ అయిషు లంకరినీ చిన్న చిన్న కార్యాలకి పంపిస్తున్నారనీ, తమని చిన్నచూపు చూస్తూ పౌరోహిత్యంలో అనుభవం సంపాదించకుండా చేస్తున్నారని కొందరికి శాస్త్రులుగారిపై వు కోపం.

ఇలాంటి పగలన్నీ రాజుకొని, రాజుకొని, చివరకు నాలుగయిదు రోజుల కిందట కామేశు యింటో కార్యానికి వెళ్ళి రవణ తెల్లావునీ, దాని పెయ్యినీ దానం పట్టి తీసుకురావడంతో బయటికొచ్చేసి, వాళ్ళ మనసుల్ని కాల్చెయ్యడం మొదలయింది.

రవణ తండ్రి కూడా పౌరోహిత్యం చేసినవాడే. నోట్లో నాలుక లేని మనిషి రోగిష్ఠి భార్య, పెద్ద సంసారంతో చితికిపోయి దుర్భరమయిన దరిద్రం అనుభవించి కన్నుమూసేడు. తండ్రిపోయేక రవణ కూడా చదువుకి స్వస్తి చెప్పి, తండ్రిలాగే పౌరోహిత్యానికి కుదురుకుని వెంకన్న పంతులుకి శిష్యుడిగా చేరాడు. పడే బాధచూడలేక, ఆయనవెంటముక్కలు నేర్చుకుంటూ తిరగడం, వారు ఒప్పచెప్పిన చిన్నా చితకా పనులు జరిపిస్తుంటం చేసున్నాడు.

నాలుగు రోజుల కిందట—

కామేశు వచ్చి, తన ఇంట పితృకార్యం చేయించి తానిచ్చే గోదానం తీసికొమ్మని కోరేడు సర్వేశ్వర శాస్త్రులవారిని.

శాస్త్రిగారి గుండెల్లో గుదిబండ పడింది. కామేశు యింటికి వెళ్ళ్రవా! ఎంత అకర్తవ్యష్ట. కడజాతి వాడింటికెళ్ళి కార్యం జరిపిస్తే ఎంత నామర్దా... జాతి భ్రష్ట అయినట్టు కామా! ఆ మురికి కొంపల్లోకి వెళ్ళడమూ, వాడిచ్చే గోదానం పట్టడమూనా! ఆయన వొంటిమీద తేళ్ళూ, జెర్రెలూ పాకినట్టు విలవిల్లాడిపోయేరు.

కాని కామేశుని కాదనడానికి ధైర్యం చాలింది కాదు

దానికొ్కారణాలు రెండు-

ఒకటి- కామేశుని కాదని పంపించేస్తే.


"ఇందు" మీకు అత్యుత్తమైన ఫోటో సామగ్రిని అందిస్తుంది

ఫోటో, సినీ, ఎక్స్‌రే ఫిల్ములు వగైరా ఫోటోగ్రాఫిక్ వుత్పత్తులో పూర్తిశ్రేణి ఎక్కడ లభించేవాటికైనా తీసిపోని ఉత్తమమైన వాటినే మీకు అందిస్తుంది.

"ఇందు" ఫిల్మ్ ఉత్పత్తి సంస్థ

INDU

హిందుస్తాన్ ఫోటో ఫిలింస్ మాన్యుఫేక్చరింగ్ కంపెనీ లిమిటెడ్,

(భారత ప్రభుత్వ సంస్థ)

ఇందు నగర్, ఉదకమండ్-643 005.

కులవివక్ష చూపిసున్నారని తన మీద కామేశు ఏం గొడవ తీసుకొస్తాడో అనే పిరికితనం.

రెండు- వాడింట్లో కార్యం జరిపిస్తే. పదో పరకో దక్షిణతోపాటు నిక్షేపంలాంటి ఆవు కూడా వస్తోంది. గోదానం వదులుకోవడమంటే మాటలా, మజాకానా!

వెంటనే శాస్త్రిలుగారు వెంకన్న పంతులుకి కబురుచేసి అతనితో మంతనాలు సాగించేరు. చివరకు ఇద్దరూ కామేశు ఇంట్లో కర్మకాండ జరిపించక తప్పదనే నిర్ణయానికొచ్చేరు. ఆలోచించి చివరికి ఆ పని రవణకి వొప్పగించడం మంచిదని భావించేరు.

రవణ ముందూ వెనకా ఆక్షేపించే పెద్దదిక్కెవరూ లేనివాడు. ఆనాటి ముక్కల్లో నాలుగు ముక్కన పెట్టుకున్నాడీమధ్యన. కామేశుకి - మెళ్ళో జంధ్యం పోగుండి. గావంచా కట్టిన వాడొచ్చి, తనింట్లో కార్యం జరిపిస్తే చాలంతే. అంతేకాక రవణకి తమ మాట కాదనే సాహసం లేదు. కాదంటే ముందు ముందు తనని కట్టుబాటులోంచి వేరుచేసి. ఎక్కడా పని దొరక్కుండా చేస్తారన్న సంగతి వాడెరక్కపోడు. ఇవన్నీ ఆలోచించి, ఆ పని రవణకి అప్పగించేరిద్దరూ.

ప్రత్యేకించి తననే కామేశు ఇంటికి వెళ్ళమనడంలో. వారి ఆంతర్యం గ్రహించలేని తెలివితక్కువ వాడేం కాదు రవణ. కాని, చేసేదిలేక, ఎదురు చెప్పే ధైర్యం లేక, కామేశు యింట్లో కార్యం చేయించి, అతనిచ్చే గోదానం పట్టడానికెళ్ళేడు.

కామేశు దక్షిణ విషయంలో వెలితి చెయ్యలేదు. బాగానే ముట్టచెప్పేడు. అయిదారొందలు ఖరీదుచేసే ఆ తెల్లావుని ధార పోసేడు రవణకి. బాగా పాలిచ్చేలాగే వుంది.

కట్టుబాటు ప్రకారం తెల్లావునీ, దాని దూడనీ శాస్త్రిలుగారింటికి తోలుకొచ్చేడు రవణ. అప్పటికి మిగతా బ్రాహ్మలంతా అక్కడికి చేరి, బాతాఖానీ కొడుతున్నారు. కామేశు దానమిచ్చిన ఆవునీ, దక్షిణగా యిచ్చిన రొక్కాన్నీ చూసి, ఆశ్చర్యపోయేరంతా. కామేశు అంతెక్కువగా ముట్టజెప్పగలడనీ, ముట్టచెప్తాడనీ వాళ్ళెవరూ ఊహించనయినా లేదు!

పంపకాలు మొదలయ్యేయి.

ఆవుకి రెండొందల పాతిక ధర తనే కట్టి, ఆ ధర చెల్లుబాటయ్యేవరకూ ముందు ముందు పంపకాలప్పుడు తన వాటాసొమ్ము ఒదులుకుంటానంటూ మనసులో మాట మెల్లగా బయటపెట్టేరు సర్వేశ్వర శాస్త్రిలుగారు.

అంతే!

దాంతో చిచ్చు చెలరేగింది.

రగడ ప్రారంభమయింది.

నింపుగా నీళ్ళతో వున్న కుండ దభీమని నేలబడి. భళ్ళున బద్దలయినట్టయింది.

నిప్పులు తొక్కిన వాళ్ళలా చిందులు వేశారు వెంకన్న పంతులూ, అతని అనుచరులు కొందరూ.

శాస్త్రులుగారు ఆవుకి అంత తక్కువ ధరకట్టి స్వంతం చేసుకోవాలని యెత్తు వెయ్యడం అన్యాయమని తోచినా వారితో వైరానికి దిగలేక, మింగాలేక, కక్కాలేక అన్నట్టుగా కళ్ళు తేలేశారు కొందరు. కొందరు యిచ్చకానికి భేష్ బాగుందని వంతపాడేరు. సూరిపంతులు, చినవెంకు, బుచ్చబ్బాయిలాంటి వాళ్ళు!

ససేమిరా ఈ పంపకం అలా జరగాలంటే వీల్లేదన్నాడు వెంకన్నపంతులు. అతన్ని బలపరుస్తూ కొందరు కేకలేశారు.

ఏభై రూపాయల దక్షిణ దెబ్బలూ. అయిదొందల పైచిలుకు ఖరీదు చేసే పాడి ఆవుని-

అందరూ దులపరించుకుని, వెనక్కి తగ్గిపోయి అసహ్యించుకుంటో, అక్కడకి తనని వెళ్ళమని పురమాయిస్తే వెళ్ళి తెచ్చేడు తను-

మరలాంటప్పుడు, ఈ లెఖ్ఖని పంపకాలు జరిగితే తన వాటాకొచ్చేవి పట్టుమని పాతిక ముప్ఫయ్ రూపాయలకన్నా ఎక్కువుండవని గ్రహించేడు రవణ. మరి సహించలేకపోయేడు.

గలాటా మొదలయింది.

బాహాబాహీ దండాదండీ ప్రారంభించేరు.

గావంచాలు చింపేసుకుని, జంధ్యాలు తెంపేసుకుని, అక్కడ నానా బీభత్సం చేశారందరూ.

వేదమంత్రాలు రంగ నిష్క్రమణచేసి, బూతుల్తో దిక్కులు పిక్కటిల్లేయి

ఒకరి కులగోత్రాలొకరు తవ్వి పోసుకున్నారు.

ఒకరికొకరు ఘటాశ్రాద్ధాలు పెట్టేస్తున్నట్టు మంత్రాలు ఏకరువు పెట్టేసేరు.

ఒకరి బ్రాహ్మణ్యాన్నింకొకరు తూర్పారపట్టేరు.

ఒకరి పాండిత్యాన్ని మరొకరు వెక్కిరిస్తూ దుర్భాషలాడేరు.

భగ్గున చెలరేగింది చిచ్చు.

అది రేగిరేగి దావానలమై, సెగలై, పొగలై ప్రజ్వరిల్లింది.

ఆ గొడవలో తెల్లావు కన్నె పట్టుకుని అన్ని ప్రక్కలకూ లాగిలాగి, యీడ్చిడ్చి వదిలారు. ఒకరొన్నొకరు కుళ్ళబొడుచుకోడంలో- రాళ్ళు విసరుకోవడంతో-మనుషులయితే తప్పించుకోగలిగేరుగానీ, ఆ నోరులేని పశువు మాత్రం దొరికిపోయింది దెబ్బలకి.

దిక్కుతోచని వానిలా తెల్లావు. దాని పెయ్యి "అంబా" అని అరుస్తూ వెర్రిపరుగులు తీసూ గింజుకున్నాయి.

వాటి గొడవ ఎవరికి కావాలి?

వెంకన్న పంతులు బుసలుకొట్టే భుజంగంలా ఎగిరిపడ్డాడు.

"నీ పెళ్ళాం ముండ మొయ్య - ఇంత కాలం ఎన్ని వెధవ్వేషాలేసినా, ఎంత మోసం చేసినా సహించేను. ఇంక ఊరుకునేది లేదు .... పొత్తర్లు వస్తే బియ్యం, పప్పులు వెనకేసి పంపకాల్లో కలపకుండా దొబ్బినప్పుడు పోన్లెమ్మని ఊరుకున్నాను.... పెద్దనాయుడింట్లో గుడాదానం చేసి రెండు బెల్లం దిమ్మలిస్తే ఒక్కటిచ్చేరని బుకాయించలేదూ? కిష్టప్ప గారింట్లో బియ్యం ఎన్నొచ్చేయి... నువ్వూ, యీ గౌరీపతిగాడూ ఎన్ని బియ్యం బొక్కేసి యింట్లో పోసేసుకున్నారో తెలీదనుకోకు.... రెండొందల పాతిక్కిచ్చేస్తే ఆవుని పట్టుకుపోదామనా! ప్రాణంపోయినా నేనొప్పుకోను- అమీతుమీ తేల్చాల్సిందే.... ఈ సంగతేదో తేలేవరకూ ఈ పెయ్యి నా యింటో వుండాల్సిందే...." అంటూ తెలావు దూడని ఆవునుంచి దూరంచేసి. విసురుగా లాగుతూ, యింటికి చరచరా వెళ్ళిపోయేడు వెంకన్న పంతులు. శాస్త్రుల్లుగారిని బూతులుతిడుతూ అతన్ని అనుసరించేరు కొంతమంది.

అతనలా దూడని తీసుకుపోతుంటే తెల్లావు తెలీని ఆరాటంతో తల విదిలిస్తూ కదం తొక్కింది, బాధగా అరిచింది. బేలగా అందరివేపూ చూసింది, ముట్టెతో బుగ్గి కెలికి నేలమీద దబ్మని చతికిలపడిపోయింది.

దాని వేదన ఎవరికి కావాలి?

బుచ్చబ్బాయి, సూరి పంతులు జబర్దస్తీ చేసి తగువు తేలేవరకూ తెల్లావు శాస్త్రులు గారింట్లోనే వుండాలని వాదించి, దాన్ని తోలుకెళ్ళి శాస్త్రిగారింట్లో కట్టేసేరు రవణ ఏం మాట్లాడాలో పాలుపోక అలా వుండిపోయేడు.

అప్పట్నుంచీ తెలావు శాస్త్రులుగారింట్లోనూ, దూడ వెంకన్న పంతులు యింట్లోనూ వేళకింత మేతకూడా సరిగ్గా పెట్టే వాళ్ళు లేక దిక్కూ, మొక్కూ లేకుండా పడివున్నాయి.

* * *

తెల్లవారుఝామున నాలుగయింది.

సర్వేశ్వరశాస్త్రి నిద్ర లేచీ, లేవ

ముందే "ఏవండోయ్ - ఇలా రండి. వేగిరం-" అని భయంతోనూ, ఆందోళనతోనూ అరుస్తున్న భార్య కేకలు వినిపించాయి.

తుళ్ళి పడి లేచి, ఒక్క ఉదుటున అక్కడికెళ్ళారు శాస్త్రులుగారు.

తెల్లావు ప్రాణం కడతేరిపోయింది!

దాని పొట్ట పెద్దగా వుబ్బిపోయి, నోటమ్మట చొంగలు చారలు కట్టి, ఈగలు వాలుతూ అతిభయంకరంగా, కాళ్ళు కర్రలా చాపుకొని అడ్డంగా పడివుంది తెల్లావు. దాని కళ్ళు - గాజుకళ్ళలా నిర్జీవంగా నేకాక, దీనంగానూ, ఎవరినో శపిస్తున్నట్టుగానూ కూడా ఉన్నాయి.

శాస్త్రులుగారి గుండె పిడచకట్టుకుపోయింది.

నాతం కమిలినట్టయిపోయేరు.

చెయ్యడానికేం పాలుపోక ఉస్సురని అలా గుమ్మెద గోడకి చేరబడిపోయేరు.

* * *

ఊరు మేల్కొనే సరికి తెలావు పోయిన ఉదంతం వూరంతా పొక్కిపోయింది. అంతా గొడవ గొడవగా వచ్చి చేరేరు.

"వీళ్ళ కావేషాలో దానికి గడ్డి కూడా పెట్టడం మానీసేరుట."

"పులిసిపోయిన చద్దన్నం. అడ్డవయిన కూరలూ, పులుసులూ మేతకు వడేస్తే చావకేం చేసుంది?"

"కాళ్ళకి టొంపకట్టి కదల్డానికి వీల్లేకుండా చేశారుకదూ?"

"సెయ్యిని కనిపించకుండా చేసేర్ద - బెదిరిపోయిందో ఏమో గొడ్డు."


"మొన్న కొట్లాటలో గిన్ని గుంజి గుంజి వదిలి పెట్టేరుకదూ. రాళ్ళ దెబ్బలు కూడా తినీసింది పాపం."

తెల్లావు చావుకి అంతా తలో రకమయిన వ్యాఖ్యానం చేసున్నారు.

ఈ గలాటా విని చేస్తున్న పని వదిలేసి, భయంతో, తొట్రుపాటుతో కంపించిపోతూ ద్వారం వద్దకు వచ్చి తలుపు పట్టుకుని నిలబడింది శాస్త్రులుగారి భార్య. ఆవిడ అరచేతులు చెమటతో ముద్దగా తడిసిపోయి, వశం తప్పిపోతున్నాయి. ఆమెకు కళ్ళనీళ్ళ పర్యంతమయింది.

అందరూ శాస్త్రులుగారినీ, వెంకన్న కుంతుల్నీ, వాళ్ళ శిష్యుల్నీ తిట్టిపోసున్నారు.

తెల్లావు పోయిందన్న కబురు ఆనోటా, ఈనోటా వ్యాపించి కామేశుకి చేరింది. అతని మనసు విలవిలలాడిపోయింది. వదిలిన తుపాకి తూటాలాగా రివ్వుయింటి కొచ్చాడు కోపంగా. రవణ వల్ల జరిగింది




తెల్సుకుని, శాస్త్రులుగారింటికి దూసుకుపోయేడు.

అప్పటికే ఊళ్ళో కుర్రకారు అట్టుడికిపోతున్నారు. యువకులు కోపోద్రేకాలతో చెలరేగిపోయేరు. పట్నం వెళ్ళి జీవ కారుణ్య సంఘం వాళ్ళని వెంటబెట్టుకొచ్చేరు. విషయం పోలీసుల వరకూ వెళ్ళేలా ఉంది.

తన మౌఢ్యాన్నీ, అజ్ఞానాన్నీ, అహంకారాన్నీ, స్వార్థాన్నీ, మాత్సర్యాన్నీ తెగనాడుతూ—

గోల గోలగా ఆ జనం అంతా అలా శరపరంపరలా మాటల్తో గుచ్చి గుచ్చి ప్రశ్నిస్తూ ఉంటే—

బిగించిన పిడికిళ్ళతో, విస్ఫులింగాలై విప్పారిన క్రోధారుణ నేత్రాలతో చూస్తూ - గదించి అడుగుతూ ఉంటే—

నరేశ్వర శాస్త్రులుకి శరీరంలో చైతన్యమంతా ఉడిగిపోయినట్టయింది. మెదడు మొద్దుబారిపోయినట్టయింది. వజవజ వణికిపోతున్నారు.

అతని కళ్ళముందు కుప్పలా పడివున్న తెల్లావు శరీరం విరిగిన మంచుకొండచరియలా వుంది.

ఎదురుగా వున్న జన సమూహం ముంచుకొచ్చే ఉప్పెనలా వుంది.

కామేశు జనాన్ని తొలగించుకుంటూ పరుగుపరుగున ఆక్కడికి వచ్చేడు.

జీవం లేని తెల్లావునీ, జీవ చైతన్యం కోల్పోతున్న వాడిలా ఉన్న శాస్త్రులుగారినీ చూసేడు ఏదో గట్టిగా అరవాలనుకున్నాడు. అతని గొంతు దుఃఖంతో పూడ్చుకుపోయింది.

"నా తల్లె.... పోనావమ్మా.... నాయమ్మ పోనావు కదే? పెద్దోళ్ళకి సె పూజలు సేస్తారనుకున్నానే... కానిదేటి గోరం తల్లీ... ఇలా దుర్మార్గంగా పొట్టనెటుకుంటారనుకోలేదె.... పెద్దోళ్ళంటే పాదాల బడతాను... పెద్ద మనసుంటె ఆరి పాదాలకాడ దుమ్ము కళ్ళకద్దు కొమ్మంటె అలాగే సేస్తాను .... కాని .... పెదోళ్ళయినాకూడా ఆళ్ళ మనసులు మున్సిపాల్టీ కుండీలయితే మట్టుకు-థూ!" అని ఉమ్మేసి, అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

తెలావు కళేబరంమీద కన్ను పొడవడానికో కాకి వాలింది.

